క్లుప్తంగా

విద్యుత్ సరఫరాలో అంతరాయం

అయిజ: మరమ్మతు పనుల్లో భాగంగా శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ నరేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఉప్పల, జడ్డొడ్డి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ఎర్రవల్లి: జాతీయ రహదారిపై త్రుటిలో ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం మేరకు.. కర్నూల్‌కు చెందిన చాంద్‌బాష కారులో హైదరాబాద్ వెళ్లి తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై ఎర్రవల్లి కూడలి సమీపంలో ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొట్టారు. ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. కారులో ఉన్న ఇరువురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

ధరణి సేవలకు అంతరాయం

మానవపాడు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయంలో శుక్రవారం నుంచి ధరణి సేవలు అందుబాటులో లేవని తహసీల్దార్ వాహీదా ఖాతూన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డేటాబేస్ అప్‌గ్రేడ్ కారణంగా ధరణి సేవలు 12వ తేదీ నుంచి 16వ తేదీ ఉదయం వరకు ధరణి అందుబాటులో ఉండవని, మండల ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు.

హెల్త్ క్యాంప్ విజయవంతం



మానవపాడు: మండలంలోని పెద్దపోతులపాడు గ్రామంలో శుక్రవారం సీబీఐ సంజీవని భవిష్యత్ భారత్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెడిక్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఆర్థోపెడిక్ కార్యక్రమంలో 152 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సింధు, చంద్రన్న, ఫార్మసిస్ట్ తస్లీమా భాను, ల్యాబ్ టెక్నిషియన్ రామచంద్రనాయుడు, ఆపరేటర్ షబ్బీర్, కార్యదర్శి పార్వతి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు ఉపాధ్యాయుల అభినందనలు



ధరూరు : సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను మండల పరిధిలోని ఉప్పేరు ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం గౌరీశంకర్, ఉపాధ్యాయులు అభినందించారు. కబడ్డీ, ఖోఖో పోటీల్లో విజేతలుగా నిలిచినందుకు అభినందించారు. ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



శాంతినగర్ : వడ్డేపల్లి కేజీబీవీలో విద్యార్థులకు ఎంఈఓ నరసింహ శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం పంపిన దుప్పట్లు విద్యార్థులకు అందజేసినట్లు ఎంఈఓ వివరించారు. కార్యక్రమంలో కేజీబీవీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు

మానవపాడు: కులం పేరుతో దూషించినందుకు అట్రాసిటీ కేసు నమోదైన సంఘటన చిన్నపోతులపాడు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ చంద్రకాంత్ తెలిపిన వివరాలు.. అయిజకు చెందిన రాజేష్ తన భార్య స్వగ్రామం చిన్నపోతులపాడు గ్రామానికి వచ్చాడు. బైక్‌ను రోడ్డుకు పక్కన నిలిపి రాజేష్ కాలకృత్యాలను చేసుకుంటుండగా పెద్దపోతులపాడు గ్రామానికి చెందిన బోయ వెంకటేశ్వర్లు రోడ్డుకు అడ్డంగా బైక్‌ను తీయమని కులం పేరుతో దూషించడంతోపాటు రాడ్డుతో దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు బోయ వెంకటేశ్వర్లుపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చెట్ల కిందనే చదువులా..?

- పాఠశాలల్లో మౌలిక వసతులు కరువు
- గదులు లేక చెట్ల కింద విద్యాభ్యాసం
- నిధులు మంజూరైనా అభివృద్ధికి నోచుకోని పాఠశాలలు



శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో చెట్ల కింద చదువుతున్న విద్యార్థులు

శాంతినగర్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కూర్చోడానికి, నిలువ నీడలేక చెట్ల కిందే విద్యాభ్యాసం కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. వడ్డేపల్లి మండల పరిధిలో ప్రాథమిక పాఠశాలలు 13, ప్రాథమికోన్నత పాఠశాలలు 5, ఉన్నత పాఠశాలలు 5, కస్తూర్బా గాంధీ పాఠశాల, రవీంద్ర ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. మొత్తం 25 ప్రభుత్వ పాఠశాలల్లో వేల మంది విద్యార్థులు చదువు కొనసాగిస్తున్నారు. విద్యార్థులకు కనీసం తాగునీరు, మరుగుదొడ్లు, ఆటస్థలాలు, కూర్చోడానికి నిలువ నీడ లేకపోవడంతో విద్యార్థులు అసౌకర్యాల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. అంతేగాక తరగతులకు సరిపడా ఉపాధ్యాయులను కేటాయించక పోవడంతో చదువులు అటకెక్కుతున్నాయి.

పాఠశాలల్లో పరిస్థితి ఇలా..

వడ్డేపల్లి మండల పరిధిలోని వడ్డేపల్లి, శాంతినగర్, రామాపురం, పైపాడు ప్రాథమిక పాఠశాలల్లో, కోయిల్‌దిన్నె, బుడమొర్సు ప్రాథమికోన్నత పాఠశాల, తనగల, శాంతినగర్, రామాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో మరుగుదొడ్లు, అదనపు గదులు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాల కోసం మన ఊరు– మన బడి కార్యక్రమంలో మంజూరైన పనులు మధ్యలో నిలిపివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు మంజూరు కాకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్లు మధ్యలోనే పనులు నిలిపేశారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలో వసతులు కల్పించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



శాంతినగర్ పీఎస్ పాఠశాల గదుల్లో రాళ్లు పోసిన దృశ్యం(ఫైల్)



శాంతినగర్ పీఎస్‌లో అసంపూర్తిగా తరగతి గదులు

తాగడానికి నీళ్లు లేవు..



మా పాఠశాలలో ఓవర్ హెడ్ ట్యాంక్ లేదు. ఉదయం వేల డ్రమ్ముల్లో నీళ్లు పట్టుకోవాలి. ఆ నీటినే తాగాల్సి వస్తుంది. మధ్యాహ్నం భోజనం చేశాక ప్లేట్లు కడుక్కోడానికి, మరుగుదొడ్లకు వాటినే వాడుకోవాల్సి వస్తుంది. తాగు నీటిని నిల్వ చేసి, వాడుకోడానికి అవసరమైన నీటిని ఏర్పాటు చేయాలి.

జయశ్రీ,
ఐదవ తరగతి, పీఎస్, శాంతినగర్

చెట్ల కింద చదువుకోవాల్సి వస్తోంది..



మా పాఠశాలలో మూడు గదులు ఉన్నాయి. ఐదు తరగతులకు గాను మూడు గదులు ఉండటంతో ఒకే గదిలో రెండు తరగతులు చెబుతున్నారు. రెండు గదులు పనులు మొదలు పెట్టి కప్పు వేసి రాళ్ల కుప్పలు పోశారు. పాములు, తేళ్లు తిరుగుతున్నాయి.

హేమలత,
ఐదవ తరగతి, శాంతినగర్

నిధులు మంజూరైన వెంటనే పనులు పూర్తి చేయిస్తాం..



మన ఊరు– మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన పనులు మధ్యలో ఆగిపోయాయి. త్వరలో నిధులు మంజూరవుతాయని ఉన్నతాధికారులు తెలిపారు. నిధులు విడుదలైన వెంటనే పనులు చేపడుతాం.

నరసింహులు,
ఎంఈఓ, వడ్డేపల్లి మండలం

మాజీ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ : ఆలయాల కమిటీ మాజీ చైర్మన్ చిన్న కృష్ణయ్య నాయుడు అనారోగ్యంతో కర్నూల్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు ఆస్పత్రిలో శుక్రవారం పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత..

కర్నూల్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఇటిక్యాల మండల కేంద్రానికి చెందిన రమేష్‌కు సీఎం సహాయ నిధి నుంచి రూ. 27 వేలు, వేముల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లుకు రూ. 27 వేలు, వడ్డేపల్లి మండలం తనగల గ్రామానికి చెందిన రామప్పకు రూ. 60 వేల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రాఘవేంద్ర, రఘు రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

గట్టు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి వ్యవహారంపై శుక్రవారం తిమ్మప్ప, నర్సింహులు, గోవిందుతో పాటుగా మరి కొంత మంది జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్‌తో పాటు సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని, ప్రతి చిన్న పనికి డబ్బులు లేనిదే పనులు చేయడం లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా ధరణి రిజిస్ట్రేషన్, విరాసత్‌కు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల కోసం ఇలా ప్రతి దానికి గట్టు తహసీల్దార్ కార్యాలయంలో రేటు ఫిక్స్ చేసి, వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. అవినీతికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

భక్తులకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు



ట్యాంకర్లు ప్రారంభిస్తున్న బ్యాంకు మేనేజర్, నాయకులు

మల్దకల్ : ఆదిశిలా క్షేత్రంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా మల్దకల్ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ గంగాధరం ఆధ్వర్యంలో మూడు ట్యాంకర్లు ఏర్పాటు చేశారు. శుక్రవారం బ్యాంక్ ఆవరణలో మూడు మంచినీటి ట్యాంకర్లను బ్యాంకు మేనేజర్ గంగాధరం, ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఆలయ ఈఓ సత్యచంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నాయకులు మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నరేందర్, రామకృష్ణ, నాగరాజు, నారాయణ, చంద్రశేఖర్‌రావు, వెంకటన్న, యాకోబు, తిమ్మారాజ్, బ్యాంకు సిబ్బంది ఆశన్న, రఘు, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



ధరూరు : ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ నాయకులు వెంకటస్వామి, ఉప్పేరు నర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మోష, మేకల నర్సింహులు, ఉదయ్, ఆంజనేయులు, రాము, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకున్నది కేసీఆర్ ప్రభుత్వమే



గిరకల పోటీలు ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కేటీదొడ్డి : అన్నదాతలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారిని ఆదుకున్నది గత బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు నాయుడు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో జరిగిన సుంకులమ్మ, దేవమ్మ అవ్వల దేవర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎద్దుల బండ్ల గిరకల పోటీలు ప్రారంభించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులను గాలికొదిలేసిందని ఆరోపించారు. పంట పెట్టుబడులకు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో మోనేష్, తిరుమలేష్, శ్రీరాములు, రాజు నాయుడు, ఎండీ మాజ్, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



కొంపేటలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు



ధరూరులో బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బాసు హనుమంతునాయుడు

ధరూరు : మండల కేంద్రానికి చెందిన గుడిసె నర్సప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో జిల్లా బీఆర్‌ఎస్ నాయకుడు బాసు హనుమంతు నాయుడు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మోనేష్, వెంకటేష్ నాయుడు, శ్రీరాములు, మాజ్, అబ్రహాం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ..

ఎర్రవల్లి: మండల పరిధిలోని కొంపేట గ్రామానికి చెందిన గొల్ల శేషమ్మ అనారోగ్యంలో మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ శుక్రవారం కొండపేటకు చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఆదాం, నాగరాజు, నారాయణ, సింగోటం, వేణు, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



మానవపాడు: మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అయ్యప్ప స్వామిని స్మరిస్తూ కీర్తనలు పాడారు. పడి పూజలో జిల్లా డీసీసీ కార్యదర్శి మహ్మద్ సిరాజ్ పాల్గొన్ని పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అవకాశాలు అందిపుచ్చుకోవాలి



మాట్లాడుతున్న ఏపీఎం శోభారాణి

ధరూరు : ప్రతి మహిళా సంఘంలో సభ్యులుగా చేరి తద్వారా వచ్చే అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఐకేపీ ఏపీఎం శోభారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో మండల కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల పని తీరు మరింత మెరుగు పరుచుకోవాలన్నారు. సంఘం సభ్యులకు ప్రమాద బీమా, వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ వంటి రుణాలు అందించి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో సీసీలు జయరాజు, నవీన్, రాఘవేంద్ర, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోనే సముదాయాలు నిర్మించాలి



మాట్లాడుతున్న టీపీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్ ప్రభాకర్

గద్వాల అర్బన్: నూతన కోర్టు సముదాయాలను జిల్లా కేంద్రంలోనే నిర్మించాలని టీపీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్ ప్రభాకర్, పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుభాన్, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఇక్బాల్ పాష, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కోర్టు సముదాయాన్ని పూడురు శివారులో అనంతపురం గుట్టల్లో నిర్మించే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలన్నారు. కక్షిదారులకు, కోర్టు వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉన్నా గద్వాలలోనే నిర్మించాలని కోరారు.

ఘనంగా హనుమద్ వ్రతం



పూజల్లో పాల్గొన్న భక్తులు

గట్టు : హనుమద్ వ్రతం సందర్భంగా గట్టులోని పూసలపాటి ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం రాయచూర్ ఇనాందార్ కిష్టాచార్య, కర్నూలు వ్యాసరాయ మఠం అర్చకులు ఆనందాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృత అభిషేకం, హనుమద్ వ్రత కథా పారాయణం, భజన మండలిచే భక్తి గీతాల ఆలాపన చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ, భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మధుసూదన్‌రావు, రాఘవేందర్ రావు, శ్యాంసుందర్ జ్యోషి, చింతమణి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేయాలి

గద్వాల అర్బన్: ఎస్సీ రిజర్వేషన్లను జనాభ ప్రాతిపదికన మాదిరిగానే ఎస్సీ వర్గీకరణ చేపట్టి ఎస్సీల్లోని అన్ని కులాలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవన్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ నేతృత్వంలో రాజీలేని పోరాటం జరిగిందన్నారు. ఈ పోరాట ఫలితమే సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిందన్నారు. కొంతమంది ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడవడమేనన్నారు. ఎస్సీ వర్గీకరణను పరిష్కారం చేసుకుని ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐక్యమత్యంతో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు కొంకల భీమన్న, మస్తాన్, రాజు, అశోక్, ఆంజనేయులు, భాస్కర్ పాల్గొన్నారు.

మట్టి టిప్పర్ పట్టివేత



అధికారుల అదుపులోకి తీసుకున్న టిప్పర్

గద్వాల క్రైం: అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్‌ను మైనింగ్, రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా మైనింగ్ శాఖ అధికారి వెంకటరమణ తెలిపారు. గద్వాల మండలంలోని హ్యాండ్లూం పార్కు సమీపం నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు సమాచారం మేరకు మూడు శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీ చేపట్టామన్నారు. అనంతపురం శివారు వద్ద టిప్పర్‌లో మట్టి తరలిస్తున్నారు. సదరు డ్రైవర్‌ను అనుమతి పత్రాలు కోరగా, ఎలాంటి అనుమతి లేదని చెప్పాడు. ఈ మేరకు టిప్పర్‌ను గద్వాల రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ యజమాని పెద్దపల్లి గ్రామానికి చెందిన సుబ్బరావుకు రూ.10వేల జరిమానా విధించినట్లు మైనింగ్ ఏడీ తెలిపారు. మల్దకల్ మండలం పెద్దపల్లికి చెందిన మట్టి వ్యాపారి కొన్ని రోజులుగా అనంతపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ భూముల నుంచి నిత్యం జేసీబీల సహాయంతో టిప్పర్ల ద్వారా మట్టి తరలిస్తున్నట్లు గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు తనిఖీ చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు మట్టి తవ్వకాలు చేస్తున్న ప్రాంతాల్లోనే అధికారులు టిప్పర్‌ను పట్టుకున్నారు. ఈ విషయంపై ఏడీ మైనింగ్ అధికారిని 'సాక్షి' వివరణ కోరగా అలాంటిదేమీ లేదని తెలిపారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

అయిజ: మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, మేనేజర్ అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 12వ వార్డు గాంధీ చౌక్, మేకలపేట, 13వ వార్డు రంగుపేటలో పర్యటించారు. పారిశుద్ధ్యం తాగునీరు, వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ వెంకటేష్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగన్న, వాటర్ లైన్‌మెన్ నరసింహులు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే



సింగంపేటలో ఇందిరమ్మ ఇంటి సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేపడుతున్నామని ఎంపీడీఓ శ్రీరాంరెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ మండలంలోని గ్రామాలు, మున్సిపాలిటీలోని వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ శశిధర్, పంచాయతీ కార్యదర్శులు, వార్డుల అధికారులు పాల్గొన్నారు.

ఇంటి సర్వేలో తప్పిదాలొద్దు ..

అమరచింత: ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో అర్హుల వివరాలను యాప్‌లో పొందుపరిచే సమయంలో తప్పిదాలుండొద్దని, పూర్తి వివరాలతో ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని సింగంపేటలో శుక్రవారం ఇందిరమ్మ ఇంటింటి సర్వే కార్యక్రమ పరిశీలనతో పాటు పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శితో మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇంటి కోసం దరకాస్తు చేసుకున్న వారి వివరాలన్నీ గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చే సుకున్నారన్నారు. అదేవిధంగా గ్రామంలో పారిశు ద్ధ్య పనులపై దృష్టి సారించాలని, మురుగు కాల్వ లలో చెత్త నిల్వలు తొలగించాలని సూచించారు.



పిన్నంచర్లలో..